నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.

**అరుణ్ కుమార్**

ప్రముఖ పురావస్తు శాస్త్రవేత్త డాక్టర్ అరుణ్ కుమార్ శర్మ (90) ఫిబ్రవరి 29న ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో మరణించారు. అలహాబాద్ హైకోర్టు ఆదేశాల మేరకు అయోధ్యలో శ్రీరామ జన్మభూమి ప్రాంతాన్ని వెలికితీసిన శాస్త్రవేత్తల బృందంలో అరుణ్ కుమార్ అత్యంత సీనియర్ సభ్యుడు. 2017లో కేంద్ర ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ పురస్కారం ప్రదానం చేసింది.

nipuna
Every Wednesday Free Supplement
27 మార్చి 2024
పేజీలు 8

# తెలంగాణ రాష్ట్ర గణాంకాల ప్రకారం పిల్లల లింగ నిష్పత్తి ఎంత?




1. **బ్యాక్‌వర్డ్ రీజియన్ గ్రాంట్ ఫండ్ దేనికి సంబంధించింది?**
   1) ప్రాంతాల మధ్య ఆర్థిక వ్యత్యాసాలు తొలగించేందుకు
   2) విద్యాసౌకర్యాల్లో ఆర్థిక వ్యత్యాసాలు తొలగించేందుకు
   3) స్థానిక అవస్థాపనా సౌకర్యాల్లో ఆర్థిక వ్యత్యాసాలు తొలగించేందుకు
   4) ఆర్థిక సౌకర్యాల్లో వ్యత్యాసాలు తొలగించేందుకు
2. **'బీఐఎంఏఆర్‌యూ' లో సరికాని అంశాలను గుర్తించండి?**
   ఎ. ఈ పదాన్ని మొదటగా ఉపయోగించింది- ఆశిష్ బోస్
   బి. బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లను కలిపి బీఐఎంఏఆర్‌యూ రాష్ట్రాలు అనే పదాన్ని ఉపయోగిస్తారు
   సి. 1980-2000లో వెనుకబడిన నాలుగు ముఖ్య హిందీ రాష్ట్రాలు
   1) ఎ, బి, సి 2) బి, సి
   3) సి 4) ఎ, సి
3. **రఘురాం రాజన్ కమిటీ కింది ఏ సూచికను రూపొందించింది?**
   1) బహుముఖ పేదరిక సూచిక
   2) బహుముఖ సూచిక
   3) పేదరిక సూచిక
   4) మానవ పేదరిక సూచిక
4. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
   ఎ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం 'ఆరు గ్యారంటీల లోగో'ను 2023, డిసెంబర్ 27న ఆవిష్కరించింది
   బి. ఈ పథకంలో మహాలక్ష్మి, గృహజ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతుభరోసా అనే ఆరు గ్యారంటీలు ఉన్నాయి
   1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు
5. **మహాలక్ష్మి పథకంలో ఉన్న అంశాలు ఏవి?**
   ఎ. మహిళలకు ప్రతి నెలా రూ.2500
   బి. రూ.500 లకు గ్యాస్ సిలిండర్
   సి. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం (మహిళలకు మాత్రమే)
   డి. పేద మహిళలకు ఎకరం భూమి పంపిణీ
   1) సి, డి 2) బి, సి
   3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
6. **ఇందిరమ్మ ఇండ్లు పథకంలో సరైనవి గుర్తించండి?**
   ఎ. ఈ పథకాన్ని 2024, మార్చి 11న భద్రాచలంలో ప్రారంభించారు
   బి. ఈ పథకం ఇల్లు లేనివారికి ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు ఇస్తారు
   సి. ఈ పథకం కింద తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల భూమి ఇస్తారు
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి, సి
7. **యువ వికాసం పథకంలో సరైనవి గుర్తించండి?**
   ఎ. ఈ పథకం ద్వారా విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తారు
   బి. ఈ పథకం ద్వారా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభిస్తారు
   సి. ఈ పథకంలో 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు
   1) ఎ, బి 2) బి, సి
   3) ఎ, బి, సి 4) ఎ, సి
8. **కింది వాటిని జతపర్చండి?**
   ఎ. అమర్త్యసేన్ 1. 14వ విత్త సంఘం
   బి. రాజ్‌క్రిష్ణ 2. నోబెల్ బహుమతి
   సి. వైవీ రెడ్డి 3. నీతి ఆయోగ్
   డి. సుమన్ బేరీ 4. హిందూ వృద్ధిరేటు
   1) ఎ-4, బి-3, సి-2, డి-1
   2) ఎ-3, బి-1, సి-4, డి-2
   3) ఎ-2, బి-4, సి-1, డి-3
   4) ఎ-3, బి-2, సి-1, డి-4
9. **పంచవర్ష ప్రణాళికల ప్రధాన దృష్టిగల ప్రాంతాలు, వాటి అమలు క్రమాన్ని గుర్తుకు తెచ్చుకొని వాటి కాలక్రమానుసారం అమర్చండి?**
   ఎ. స్వావలంబన, స్వయం సమృద్ధి భారతదేశం
   బి. శరణార్థుల పునరావాసం
   సి. పారిశ్రామికీకరణ
   డి. పేదరిక నిర్మూలన
   1) ఎ, డి, సి, బి 2) డి, ఎ, సి, బి
   3) ఎ, సి, డి, బి 4) బి, సి, ఎ, డి
10. **దేశంలో నిరుద్యోగం గురించి కింది వాటిలో ఏది సత్యం?**
    ఎ. భారతదేశం ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగిత రేటును కలిగి ఉంది
    బి. దేశంలో నిరుద్యోగానికి ప్రధాన కారణం శ్రామిక శక్తిలో విద్య, నైపుణ్యాభివృద్ధి లేకపోవడం
    1) ఎ, బి 2) బి
    3) ఎ 4) ఏదీకాదు
11. **కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కింది పథకాలను కాలక్రమానుసారం అమర్చండి?**
    ఎ. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన
    బి. డిజిటల్ ఇండియా
    సి. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన
    4) ఆయుష్మాన్ భారత్ యోజన
    1) సి, బి, ఎ, డి 2) డి, సి, ఎ, బి
    3) డి, ఎ, బి, సి 4) డి, బి, ఎ, సి
12. **జాతీయ పనికి ఆహార పథకం ఎప్పుడు ప్రవేశ పెట్టారు?**
    1) 1977 2) 1989
    3) 1999 4) 2004
13. **సరైన ఆర్థిక విధానం కొలతను, వాటి వివరణలతో ఎంచుకోండి?**
    ఎ. వస్తువు, సేవల పన్ను- వ్యక్తులు, వ్యాపారులు వారి ఆదాయం లేదా లాబాల ఆధారంగా ప్రభుత్వానికి పరోక్షంగా చెల్లించే పన్ను
    బి. ప్రత్యక్ష పన్ను- విక్రేత లేదా రిటైలర్ వంటి మధ్యవర్తి ద్వారా వసూలు చేసే వస్తువులు, సేవలపై పన్ను
    సి. పరోక్ష పన్ను- బహుళ పరోక్ష పన్నులకు ఒకే పన్ను విధానంలో భర్తీ చేసిన సమగ్ర పన్ను సంస్కరణ
    డి. ద్రవ్యలోటు- ప్రభుత్వ మొత్తం రాబడి, మొత్తం వ్యయానికి మధ్య రుణాత్మక వ్యత్యాసం
    1) బి, డి సరైనవి 2) ఎ సరైనది
    3) డి సరైనది 4) ఎ, సి సరైనవి
14. **కింది వాటిలో ఏది మానవ అభివృద్ధి సూచిక కొలత కాదు?**
    1) దీర్ఘ, ఆరోగ్యకరమైన జీవితం
    2) జ్ఞానం
    3) సరైన జీవన ప్రమాణం
    4) ఆహార భద్రత
15. **తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన మొదటి మానవాభివృద్ధి నివేదిక 'మానవాభివృద్ధి నివేదిక తెలంగాణ రాష్ట్రం' ను ఎప్పుడు ప్రచురించారు?**
    1) 2015 2) 2017
    3) 2019 4) 2020
16. **2014-15 నుంచి 2023 జూన్ నాటికి 'తెలంగాణ ఆర్థికాభివృద్ధి @ టెన్' నివేదిక ప్రకారం తెలంగాణ మొత్తం వృద్ధి రేటు ఎంత?**
    1) 6.5 శాతం 2) 8.5 శాతం
    3) 10.5 శాతం 4) 12.5 శాతం
17. **భూ పంపిణీ, భూ శాసనం అమలును సమీక్షించడానికి 2004లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ కమిటీని నియమించింది?**
    1) రోశయ్య కమిటీ
    2) కోనేరు రంగారావు కమిటీ
    3) సీహెచ్ హనుమంత రావు కమిటీ
    4) జయతి ఘోష్ కమిటీ
18. **చేనేత నమూనాలు, వాటి తయారీ స్థలాలను జతపర్చండి?**
    ఎ. ఇక్కత్ 1. సిద్దిపేట
    బి. గొల్లభామ 2. వరంగల్
    సి. కుట్టంచు (బోర్డర్ ఇంటర్ లాకింగ్) 3. పోచంపల్లి
    డి. తివాచీలు 4. గద్వాల
    1) ఎ-3, బి-1, సి-4, డి-2
    2) ఎ-3, బి-1, సి-2, డి-4
    3) ఎ-4, బి-2, సి-3, డి-1
    4) ఎ-1, బి-3, సి-4, డి-2
19. **కింది భౌగోళిక సూచన (జీఐ) ట్యాగ్స్‌ను వాటికి సంబంధించిన ప్రదేశాలతో జతపర్చండి?**
    ఎ. సిల్వర్ ఫిలిగ్రీ 1. వరంగల్
    బి. స్క్రోల్ పెయింటింగ్ 2. పోచంపల్లి
    సి. ఇక్కత్ 3. నిర్మల్
    డి. దుర్రీలు 4. కరీంనగర్
    5. చేర్యాల
    1) ఎ-4, బి-5, సి-2, డి-1
    2) ఎ-5, బి-2, సి-4, డి-1
    3) ఎ-3, బి-5, సి-4, డి-2
    4) ఎ-1, బి-3, సి-2, డి-4
20. **వ్యవసాయం కోసం HYV విత్తనాలకు కింది వాటిలో ఏది అవసరం?**
    ఎ. ఎరువులు
    బి. పురుగుమందు
    సి. క్రమంతప్పని నీటి సరఫరా
    1) ఎ, బి 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి
21. **2015-16, 2021-22 మధ్య తెలంగాణ రాష్ట్రంలో వరి ఉత్పత్తి ఎంత శాతం పెరిగింది?**
    1) 142 2) 242
    3) 342 4) 442
22. **నాబార్డ్‌కు సంబంధించి ఏది సరికాదు?**
    1) అది ఒక శిఖరాగ్ర, పునర్ పెట్టుబడి సంస్థ
    2) అవసరమైన రైతులకు నేరుగా స్వల్పకాలిక రుణాలను సమకూర్చదు
    3) సహకార రుణ సంఘాల మూలధనాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు వీలు కలిగిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలకు దీర్ఘకాలిక రుణాలను అందిస్తుంది
    4) ఆర్ఆర్‌బీలు, సహకార బ్యాంకులు, ప్రాథమిక సహకార సంఘాల తనిఖీ బాధ్యత దీనికి ఉంది
23. **దేశంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈలు) కోసం ఏ పోర్టల్ సింగిల్ విండో ఫిర్యాదుల పరిష్కార పోర్టల్‌గా పని చేస్తుంది?**
    1) చాంపియన్స్ 2) సమాధాన్
    3) ఉద్యం 4) ఉజ్వల
24. **లైసెన్సింగ్ విధానంపై ఏర్పాటు చేసిన కమిటీలు?**
    1) సుబిమల్ దత్ కమిటీ (1967-69)
    2) హజారీ కమిటీ (1966-67)
    3) పై రెండూ
    4) ఏదీకాదు
25. **దేశంలో 1992-93లో సరళీకృత విదేశీ మారక రేటు పద్ధతి (ఎల్ఈఆర్ఎంఎస్) ప్రవేశ పెట్టింది?**
    1) రూపాయి పూర్తి మార్పిడి
    2) విదేశీ మారక పూర్తి మార్పిడి
    3) రూపాయి పాక్షిక మార్పిడి
    4) డాలర్ పాక్షిక మార్పిడి
26. **బోర్డ్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఫైనాన్షియల్ రీకన్‌స్ట్రక్షన్ ఎప్పుడు అమల్లోకి వచ్చింది?**
    1) 1985 2) 1986
    3) 1991 4) 1987
27. **తెలంగాణ రాష్ట్ర గణాంకాల ప్రకారం తెలంగాణలో పిల్లల లింగ నిష్పత్తి ఎంత?**
    1) 932 2) 952
    3) 962 4) 1972
28. **అక్షరాస్యతకు శిశు మరణాలతో దగ్గరి సంబంధం ఉంటుంది. కింది వాటిలో ఏది సరైనది?**
    ఎ. తక్కువ మరణాల రేటు ఉంటే అధిక అక్షరాస్యత ఉంటుంది
    బి. అధిక మరణాల రేటు ఉంటే తక్కువ అక్షరాస్యత ఉంటుంది
    సి. అధిక అక్షరాస్యత ఉంటే తక్కువ మరణాల రేటు ఉంటుంది
    1) ఎ 2) బి
    3) సి 4) బి, సి
29. **ఫ్యాక్టర్ కాస్ట్ ప్రకారం జాతీయాదాయం అంటే?**
    1) జాతీయాదాయం మార్కెట్ ధరల్లో - పరోక్ష పన్నులు + సబ్సిడీలు
    2) జాతీయాదాయం మార్కెట్ ధరల్లో + పరోక్ష పన్నులు + సబ్సిడీలు
    3) జాతీయాదాయం మార్కెట్ ధరల్లో - సబ్సిడీలు + పరోక్ష పన్నులు
    4) జాతీయాదాయం మార్కెట్ ధరల్లో - సబ్సిడీలు - పరోక్ష పన్నులు
30. **తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి జోడించిన స్థూల రాష్ట్ర ఉత్పత్తి విలువ (జీఎస్‌వీఏ)కు ఏ రంగం అత్యధికంగా సమకూర్చింది?**
    1) సేవల రంగం
    2) వ్యవసాయ రంగం
    3) పరిశ్రమలు
    4) ఏదీకాదు
31. **కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
    ఎ. కేంద్రం 16వ ఆర్థిక సంఘం చైర్మన్‌గా అరవింద్ పనగారియాను నియమించింది
    బి. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘానికి ఉపాధ్యక్షుడిగా చిన్నారెడ్డిని నియమించారు
    సి. తెలంగాణ ఆర్థిక సంఘం చైర్మన్‌గా సిరిసిల్ల రాజయ్యను నియమించారు
    1) ఎ 2) బి, సి
    3) ఎ, సి 4) ఎ, బి, సి
32. **షుంపీటర్ తన ఆర్థిక వృద్ధి సిద్ధాంతంలో కింది వాటిలో ఏ కారకానికి అధిక ప్రాధాన్యం ఇచ్చాడు?**
    1) స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతం
    2) జనాభా వృద్ధి
    3) నవకల్పనలు
    4) మిగులు విలువ
33. **కింది వాటిలో ఆర్థిక వృద్ధికి గల ఆర్థికేతర ఆటంకం ఏది?**
    1) మార్కెట్ అసంపూర్ణతలు
    2) పేదరిక విషవలయాలు
    3) మూలధన కొరత
    4) సాంఘిక సంస్థలు
34. **సైమన్ కుజునెట్స్ ప్రకారం అభివృద్ధి ప్రక్రియలో ఆదాయ అసమానతలు?**
    1) తగ్గుతాయి
    2) పెరుగుతాయి
    3) మొదట తగ్గి తర్వాత పెరుగుతాయి
    4) మొదట పెరిగి తర్వాత తగ్గుతాయి
35. **1951-52లో ప్రభుత్వ రంగ సంస్థల సంఖ్య?**
    1) 5 2) 10
    4) 15 4) 20

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-2, | 4-3, |
| 5-3, | 6-4, | 7-3, | 8-3, |
| 9-4, | 10-2, | 11-1, | 12-4, |
| 13-3, | 14-4, | 15-2, | 16-4, |
| 17-2, | 18-2, | 19-1, | 20-4, |
| 21-3, | 22-4, | 23-1, | 24-3, |
| 25-3, | 26-4, | 27-1, | 28-3, |
| 29-1, | 30-1, | 31-4, | 32-3, |
| 33-4, | 34-4, | 35-1. | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

